నాన్ మైనారిటీ అడ్మిషన్లు పూర్తి

ప్రిన్సిపాల్ మాధవి రెడ్డి

విద్యార్థుల అడ్మిషన్లను తల్లిదండ్రుల సమక్షంలో లక్కీడిప్ ద్వారా నిర్వహిస్తున్న అధికారులు

మల్కాజిగిరి, ఏప్రిల్ 22: బాలికల మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్‌లో నాన్ మైనారిటీ విద్యార్థుల అడ్మిషన్‌లను పారదర్శకంగా పూర్తి చేశామని ప్రిన్సిపాల్ మాధవి రెడ్డి తెలిపారు. సోమవారం మౌలాలిలోని బాలికల మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్‌లో హైదరాబాద్ జిల్లా మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ మహ్మద్ ఇలియాస్ అహ్మద్‌తో పాటు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకున్న విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో లక్కీడిప్ ద్వారా ఇరవై సీట్లలో బీసీలు 10, ఎస్సీలు 5, ఎస్టీలు 3, ఓసీలు 2 మంది విద్యార్థులను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ .. బాలికల స్కూల్‌లో ఐదవ తరగతి చదువు కోవడానికి దరఖాస్తు చేసుకున్న విద్యార్థుల అడ్మిషన్‌లను సోమవారం తల్లిదండ్రుల సమక్షంలో పూర్తి చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి విజయకుమార్, అడ్మిషన్ కమిటీ సభ్యులు సరిత, రాజేశ్వరి, వీణ పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు ఖాయం

- అభ్యర్థి రాగిడిని భారీ మెజార్టీతో గెలిపించాలి..
- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, చిత్రంలో ఎన్నికల ఇన్‌చార్జి జహంగీర్, కార్పొరేటర్ శిరీషాసోమశేఖర్‌రెడ్డి , తదితరులు

చర్లపల్లి, ఏప్రిల్ 22 : వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు ఖాయమని ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఏఎస్‌రావునగర్ డివిజన్ పరిధిలోని మార్కండేయనగర్, పద్మశాలి కమ్యూనిటీహాల్‌లో మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోసం ఉప్పల్ నియోజకవర్గం ఎన్నికల ఇన్‌చార్జి జహింగీర్ పాషా, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్ శిరీషాసోమశేఖర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు కాసం మహిపాల్‌రెడ్డి లతో కలిసి నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉప్పల్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్‌కు అత్యధిక మెజారిటీ అందించేందుకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఆయన సూచించారు. ఉప్పల్ నియోజకవర్గం ఎన్నికల ఇన్‌చార్జి జహింగీర్ పాషా మాట్లాడుతూ.. మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ సమష్టిగా పనిచేసి అత్యధిక మెజారిటీ అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి కుమారస్వామి, నాయకులు బేతాల బాల్‌రాజు, శేర్ మణెమ్మ, లక్ష్మీనారాయణ, మురళీపంతులు, శిరీషారెడ్డి, ఎస్ఏ రహీం, యాకయ్యలతో పాటు పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం..

ఘట్‌కేసర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

ఘట్‌కేసర్, ఏప్రిల్ 22 : మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలంటూ ఘట్‌కేసర్‌లో సోమవారం బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మున్సిపాలిటీ బీఆర్ఎస్ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు 14,17 వార్డుల్లో ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటువేసి రాగిడిని గెలుపించాలని కరపత్రాలను అందజేశారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కేసీఆర్ అన్ని రంగాలను అభివృద్ధి చేశారని ఓటర్లకు వివరించారు. కేసీఆర్ బలపర్చిన లక్ష్మారెడ్డిని ఎంపీగా గెలిపించి అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బొడ్రాయి వార్షికోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, నేతలు

ఘనంగా బొడ్రాయి వార్షికోత్సవం

ఉప్పల్, ఏప్రిల్ 22 : నాచారంలో బొడ్రాయి వార్షికోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, తదితరులు హాజరై పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాచారం గ్రామప్రజలకు అండగా ఉంటామని, వారికి తనవంతు తోడ్పాటు ఉంటుందన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ బీఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్, మేడల మల్లికార్జున్‌గౌడ్, మేకల ముత్యంరెడ్డి, దాసరి కర్ణ, భూపాల్‌రెడ్డి, వెంకటరమణారెడ్డి, పాండురంగం, సాయిబాబా, ప్రేమ్‌కుమార్, ఎల్లేశ్, హరిప్రసాద్, సాయి, బొట్టు యాదగిరి, రాజబాబు, నర్సింగరావు, పెంటయ్య పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

మేడ్చల్ కలెక్టరేట్, ఏప్రిల్ 22 : ఓటర్లు బాధ్యతగా పోలింగ్‌లో పాల్గొని ఓటు హక్కును వినియోగించుకోవాలని మేడ్చల్ జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, స్వీప్ నోడల్ ఆఫీసర్ సాంబశివరావు పేర్కొన్నారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని కళాజాత బృందాలు అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా గతంలో అత్యల్ప ఓటింగ్ సమోదైన పోలింగ్ కేంద్రాలను గుర్తించి స్వయం సహాయక సిబ్బంది, ఇతర సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ఓటింగ్ శాతం పెంపుకు వివిధ రూపాల్లో అవగాహన కల్పిస్తున్నారని ఆయన తెలిపారు. కూకట్‌పల్లి, నిజాంపేట్, నిజాంపేట్, కుత్బుల్లాపూర్‌లలో కార్యక్రమాలు నిర్వహించినట్లు, ఘట్‌కేసర్ సంస్కృతి ఇంజినీరింగ్ కాలేజీలో ఓటు యొక్క ఆవశ్యకత తెలియజేస్తున్న విద్యార్థులు తమ వంతు బాధ్యతగా పోలింగ్‌లో పాల్గొని ఓటింగ్ శాతం పెంచాలని సూచించారు.

అనుమతులు లేకుండా డ్రోన్ ఎగరవేసిన ముగ్గురిపై కేసు

శామీర్‌పేట, ఏప్రిల్ 22 : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటనలో భాగంగా అనుమతులు లేకుండా డ్రోన్ ఎగరవేసిన ముగ్గురిపై కేసు నమోదు చేశారు. ఈ సంఘటన శామీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ శ్రీనాథ్ కథనం ప్రకారం... తూంకుంట మున్సిపాలిటీ అంతాయిపల్లిలో సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి సభ నిర్వహించారు. అదే సమయంలో కొందరు డ్రోన్‌ను ఎగరవేశారు. గమనించిన పోలీసులు వెంటనే డ్రోన్‌తో పాటు నిర్వాహకులైన ఎండీ ఇబ్రీస్, గణేశ్‌రెడ్డి, అక్షయ్ లను అదుపులోకి తీసుకున్నారు. అనుమతి లేకుండా డ్రోన్ కెమెరాను వాడినందుకు వారిపై కేసు నమోదు చేశారు.

కీసరలో ఎంపీ అభ్యర్థి రాగిడి పూజలు

కీసరగుట్ట ఆలయ ప్రాంగణంలో పూజలు చేస్తున్న మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి

కీసర, ఏప్రిల్ 22: కీసరగుట్టలో స్వామివారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించా రు. సోమవారం శివభక్తులు అధిక సంఖ్యలో విచ్చేశారు. స్వామివారికి వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య తేనే, ఆవుపాలు, పంచామృతంతో ప్రత్యేక మహా న్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. భక్తులు అక్కడి నుంచి నేరుగా కాశీవిశ్వేరాలయం, శ్రీ లక్ష్మీనర్సింహస్వామి, శ్రీ నాగదేవత ఆలయాలను దర్శించుకున్నారు.

– కీసరగుట్టలోని స్వామివారిని మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగి డి లక్ష్మారెడ్డి దర్శించుకున్నారు. సోమవారం ఉదయం రాగిడి ఆలయానికి రాగా ఆలయ చైర్మన్ తటాకం నాగలింగంశర్మ పూర్ణకుంభం తో స్వాగతం పలికి ఆలయంలోకి ఆహ్వానించారు. గర్భాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి ప్రసాదాన్ని అందజేసి వేదపండితుల చేత ఆశీర్వచనం చేయించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల యూత్ నాయకులు తటాకం భానుశర్మతో పాటు పలువురు పాల్గొన్నారు.

ఘనంగా వినాయక విగ్రహ ప్రాణప్రతిష్ఠ

నేరేడ్‌మెట్ శివసాయినగర్‌లో సోమవారం శివసాయినగర్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వినాయక విగ్రహ ప్రాణప్రతిష్ఠ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున వేద పండితులు, మంగళవాయిద్యాల మధ్య ప్రత్యేక పూజలు, హోమాలు జరిపారు. భక్తుల సమక్షంలో వినాయక విగ్రహానికి ప్రాణ ప్రతిష్ఠ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పి.రాఘవ పంతులు, ఉపాధ్యక్షుడు టి. మాధవరాయుడు, కోశాధికారి తుడుము రామకృష్ణ, సంయుక్త కార్యదర్శి సంకే వెంకట్, భక్తులు పాల్గొన్నారు.

– నేరేడ్‌మెట్

ఏఎస్‌రావునగర్ డివిజన్, కమలానగర్‌లోని సీపీఎం కార్యాలయంలో సోమవారం మార్క్సిస్ట్ మహోపాధ్యాయులు లెనిన్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

– చర్లపల్లి

అక్రమ నిర్మాణదారులకు రెడ్ నోటీసులు జారీ చేస్తాం

జవహర్‌నగర్ కమిషనర్ తాజ్‌మోహన్‌రెడ్డి

జవహర్‌నగర్, ఏప్రిల్ 22: జవహర్‌నగర్ కార్పొరేషన్‌లో పర్మిషన్ లేకుండా అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారికి రెడ్ నోటీసులు జారీ చేస్తామని కమిషనర్ తాజ్‌మోహన్‌రెడ్డి హెచ్చరించారు. జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని పలు కాలనీల్లో అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణాలను సోమవారం మున్సిపల్ సిబ్బందితో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ..అక్రమ నిర్మాణాలను సహించబోమని, క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని అన్నారు. విధులకు ఆటంకం కలిగించాలని కొందరు నేతలు చూస్తున్నారని, చట్టపరమైన చర్యలకు వెనకడుగు వేయబోమని అన్నారు.

కీసర 108 వాహన సిబ్బంది రవికి రాష్ట్ర స్థాయి ఉత్తమ అవార్డు



అవార్డును అందుకుంటున్న 108వాహన ఈఎంటీ రవి

మేడ్చల్ రూరల్, ఏప్రిల్ 22 : కీసర 108 వాహన ఈఎంటీ రవి రాష్ట్ర స్థాయి ఉత్తమ ప్రతిభ అవార్డు అందుకున్నారు. ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ సంస్థ ఆధ్వర్యంలో కొనసాగుతున్న 108 వాహనంలో ఈఎంటీ(సిబ్బంది)గా మేడ్చల్ జిల్లా కీసర మండలంలోని వాహనంలో చిత్రం రవి పని చేస్తున్నా రు. వాహనంలో అత్యవసర సమయాల్లో అందించిన సేవలను గుర్తించిన ఆ సంస్థ రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ అవార్డుకు అతనిని ఎంపిక చేసింది. సోమవారం గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలో గల 108 జిల్లా కార్యాలయంలో సంస్థ రాష్ట్ర డైరెక్టర్ ఎంకటేషం, స్టేట్ హెడ్ ఖలీద్‌లు ఈ అవార్డు తో పాటు ప్రసంసా పత్రాన్ని రవికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ మేడ్చల్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ షేక్ జాన్ షాహిద్ పాల్గొన్నారు.

విద్యా రంగంలో సేవలకు ఎక్స్‌లెన్స్ అవార్డు అందజేత

అవార్డు అందుకున్న శ్రీనివాస్‌రావును అభినందిస్తున్న యూనివర్సిటీ ప్రతినిధులు

ఘట్‌కేసర్, ఏప్రిల్ 22: విద్యారంగంలో విశిష్ట సేవలకుగాను డాక్టర్ పశుపతి శ్రీనివాస్‌రావుకు ఎక్స్‌లెన్స్ అవార్డు దక్కింది. ఘట్‌కేసర్ మండలం వెంకటాపురంలోని అనురాగ్ యూనివర్సిటీలో సహాయ అధ్యాపకుడుగా సేవలు అందిస్తున్న శ్రీనివాస్‌రావు విద్యా పరిశోధన రంగంలో చేసిన కృషికి జాతీయ స్థాయిలో భారత్ ఎడ్యూకేషన్ ఎక్స్‌లెన్స్ అవార్డును అందుకున్నారు. విశాఖపట్నం ఆంధ్ర యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ ప్రసాద్‌రెడ్డి, ఏఐసీటీఈ చీఫ్ కోఆర్డినేటర్ ఆఫీసర్ డాక్టర్ చంద్ర శేఖర్, డాక్టర్ గణేశ్‌నాగ్‌ల చేతుల మీదుగా శ్రీనివాస్‌రావు ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా అనురాగ్ యూనివర్సిటీ సీఈఓ నీలిమ, ఇతర అధ్యాపకులు అతడిని అభినందించారు.

వర్సిటీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

ఉస్మానియా యూనివర్సిటీ, ఏప్రిల్ 22: ఇటీవల విడుదలైన సివిల్ సర్వీసెస్ ఫలితాల్లో ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ర్యాంకులు సాధించిన విద్యార్థులను వీసీ ప్రొఫెసర్ రవీందర్ సోమవారం సన్మానించారు. సివిల్స్‌లో 82వ ర్యాంకు సాధించిన కౌశిక్, 545వ ర్యాంకు సాధించిన నరేంద్ర, సివిల్ సర్వీసెస్ అకాడమీ డైరెక్టర్ డాక్టర్ కొండ నాగేశ్వర్‌తో కలిసి వీసీతో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఓయూ విద్యార్థులు సివిల్స్‌లో విజయం సాధించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఉత్తమమైన లక్ష్యం కోసం సివిల్స్ సాధించిన వారు తప్పనిసరిగా సామాజిక అభివృద్ధిలో, వర్సిటీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు.

' విజయలక్ష్మి వేంకటేశ శతకం ' పుస్తకావిష్కరణ

రవీంద్రభారతి, ఏప్రిల్ 22 : తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో తెలంగాణ కవుల సంఘం – కళాసూర్య కల్చరల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో కవి ప్రభుత్వ జూనియర్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ డాక్టర్ జనువాడ రామస్వామి రచించిన 'విజయలక్ష్మి వేంకటేశ శతకం' పుస్తకావిష్కరణ సోమవారం రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో నిర్వహించారు. వక్తలుగా తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ, పద్మశ్రీ కొలకలూరి ఇనాక్, కవి పండితులు సుధామ, విహారి, గిరిజామనోహర్‌బాబు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలకు అవగాహన

- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి
- ఎంపీ అభ్యర్థి రాగిడి గెలుపు కోసం బైక్ ర్యాలీ

మౌలాలిలో బైక్ ర్యాలీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, ఏప్రిల్ 22: పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు తథ్యమని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోసం మౌలాలి, భరత్‌నగర్, వినాయక్‌నగర్, ఆనంద్‌బాగ్ నుంచి మల్కాజిగిరి చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహించా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ .. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు తప్పుడు వాగ్దానాలు చేసి ప్రజలను మోసం చేసిందని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు గ్యారెంటీలని నమ్మించి.. గద్దెనెక్కిన తర్వాత వాటిని మరిచిందని ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని అన్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలకు అవగా హన కల్పిస్తున్నామని అన్నారు. మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గంలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించిందని అన్నారు. రానున్న ఎంపీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపిస్తామని అన్నారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్దానాలపైన ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మేకల సునీతాయాదవ్, మీనా ఉపేందర్‌రెడ్డి, మురుగేశ్, మాజీ కార్పొరేటర్లు ఆకుల నర్సింగరావు, నాయకులు బద్దం పరశురాం రెడ్డి, జేఏసీ వెంకన్న, ఖలీల్, ఉస్మాన్, శైలేందర్, దినేశ్, భాగ్యసందరావు, అమీనుద్దీన్, హన్మంతరావు, చిన్నయాదవ్, సతీశ్, నవీన్ యాదవ్, బాబూరావు, తదితరులు పాల్గొన్నారు.

28వ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడిగా మహేందర్‌యాదవ్



మహేందర్‌యాదవ్‌ను సన్మానిస్తున్న జవహర్‌నగర్ బీఆర్ఎస్ అధ్యక్షుడు కొండల్

జవహర్‌నగర్, ఏప్రిల్ 22: జవహర్‌నగర్ కార్పొరేషన్ 28వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిగా కానుగంటి మహేందర్‌యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ఆదేశాల మేరకు సోమవారం జవహర్‌నగర్ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్ సమక్షంలో 28వ డివిజన్ అధ్యక్షుడిగా మహేందర్‌యాదవ్‌ను నియ మించారు. ఈ సందర్భంగా మహేందర్‌యాదవ్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, ఎమ్మెల్యే మల్లారెడ్డి చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తానని అన్నారు. ఈ మేరకు జనరల్ సెక్రటరీగా దివాకర్‌రాజ్, ఉపాధ్యక్షుడిగా నరసయ్యలను నియమించారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు సుధాకర్‌చారి, నర్సింహులు, శ్రీరాములు, కన్నెమైన నర్సింహాయాదవ్, సతీష్‌యాదవ్, నాయకు లు బండకింది ప్రసాద్‌గౌడ్, కేకేచారి, శేఖర్, మహేశ్, కోఆప్షన్ సభ్యురాలు శోభ తదితరులు పాల్గొన్నారు.

మహిళ అదృశ్యం..

దేవి(ఫైల్)

జవహర్‌నగర్, ఏప్రిల్ 22: నీళ్ల కోసం క్యాన్ తీసుకుని ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఓ మహిళ అదృశ్యమైంది. ఈ సంఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం... జవహర్‌నగర్ కార్పొరేషన్ బీజేఆర్‌నగర్‌లో దేవి, గబ్బర్ దంపతులు ఇద్దరు పిల్లలతో కలిసి నివాసముంటున్నారు. వీరిది ప్రేమ వివాహం. కాగా.. ఈ నెల 19న నీటి కోసమని క్యాన్ తీసుకుని బయటకు వెళ్లిన దేవి ఇంత వరకు తిరిగి రాలేదు. దీంతో ఆమె ఆచూకి కోసం చుట్టుపక్కల, బంధువుల వద్ద వెతికిన సమాచారం లభించలే దు. ఈ మేరకు సోమవారం కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

చోరీ కేసులో యువకుడు అరెస్టు

మల్కాజిగిరి, ఏప్రిల్ 22: చోరీలకు పాల్పడుతున్న ఓ యువకుడిని మల్కాజిగిరి పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ సంఘటన మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ కథనం ప్రకారం.. గీతా నగర్‌లోని ఓ అపార్టుమెంట్‌లోని సెల్లార్ రూంలో శుక్రవారం రాత్రి చోరీ జరిగినట్లు బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ క్రమంలో సోమవారం మిర్జాలగూడలో పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా అనుమానాస్పదంగా తిరుగుతున్న మల్కాజిగిరికి చెందిన పట్రా చైతన్యను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో చోరీలు చేసినట్లు బయటపడింది. ఇతని నుంచి బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు.

'హనుమాన్ శోభాయాత్రను జయప్రదం చేయండి'

ఉస్మానియా యూనివర్సిటీ, ఏప్రిల్ 22: ఈ నెల 23న నిర్వహించే హనుమాన్ శోభాయాత్రను విజయవంతం చేయాలని పలువురు అఖిలపక్ష నాయకులు పిలుపునిచ్చారు. లాలాపేట మున్సిపల్ స్టేడియంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఉదయం 8 గంటలకు లాలాపేట ఇసుకబావి నుంచి ప్రారంభమయ్యే బైక్ ర్యాలీ తాడ్‌బండ్ ఆంజనేయస్వామి దేవాలయం వరకు కొనసాగుతుందని చెప్పారు.

షోకాజ్ నోటీసులు జారీ..

మేడ్చల్ కలెక్టరేట్, ఏప్రిల్ 22 : కీసర మండలం తిమ్మాయిపల్లి గ్రామంలో నర్సరీ నిర్వహణ మొక్కలను సంరక్షించడంలో గ్రామ పంచాయతీ పూర్తిగా విఫలం అయినందున పంచాయతీ కార్యదర్శి, ఈజీఎస్ సిబ్బందికి మేడ్చల్ జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సాంబశివరావు షోకాజ్ నోటీసులు జారీచేశారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించినందుకు వివరణ ఇవ్వాలన్నారు.

నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

కీసర, ఏప్రిల్ 22: కీసర మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని ఈనెల 23న మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్నామని ఎంపీడీవో గ్యామ తెలిపారు. మంగళవారం ఉదయం 11గంటలకు కీసర ఎంపీపీ మల్లారపు ఇందిరలక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగే సమావేశానికి ఆయా గ్రామాల్లోని ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

సెల్ టవర్ పనులు నిలిపి వేయాలి

కమిషనర్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న కౌన్సిలర్ వెంకట్‌రెడ్డి, తదితరులు

మేడ్చల్ కలెక్టరేట్, ఏప్రిల్ 22 : నాగారం మున్సిపల్ పరిధిలోని ఈస్ట్ గాంధీనగర్ రోడ్ నంబర్-2లో సిద్ధి రెసిడెన్సీ ఎదురుగా బిల్డింగ్‌పై నిర్మిస్తున్న సెల్‌ఫోన్ నెట్‌వర్క్ టవర్ పనులను నిలిపివేయాలని కాలనీ ప్రజలు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఈస్ట్ గాంధీనగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పనులను ఆపాలని కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకట్‌రెడ్డి, కాలనీ వాసులు కమిషనర్ రాజేందర్ కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.

ఇంటింటా కాంగ్రెస్ ప్రచారం ..

రామంతాపూర్, ఏప్రిల్ 22 : మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సునీతా మహేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ సోమవారం పలువురు కాంగ్రెస్ నాయకులు రామంతాపూర్‌లోని అరవింద్‌నగర్, రాజేంద్రనగర్, తదితర ప్రాంతాల్లో ఇంటింటా ప్రచారం చేశారు. కరపత్రాలు పంచిపెట్టి.. కాంగ్రెస్‌కు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు జనుంపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, గరిక సుధాకర్, మోహన్‌రెడ్డి, శ్రీకాంత్‌యాదవ్, ఎండి తోఫిక్, సందీప్‌కుమార్, రాజిరెడ్డి, భాస్కర్, అశోక్, సంధ్యారాణి, రుద్రారం నర్సింహ , భాస్కర్, సత్తయ్య, రమేశ్, బాల్‌రాజు, మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఎం గౌరీ శంకర్‌కు సన్మానం



పదవీ విరమణ పొందిన హెచ్ఎం గౌరీ శంకర్‌ను సన్మానించిన నాయకులు

ఘట్‌కేసర్, ఏప్రిల్ 22: పదవీ విరమణ పొందిన పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం గౌరీశంకర్ పాఠశాల అభివృద్ధికి విశేష కృషి చేశారని పోచారం చైర్మన్ కొండల్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు సోమవారం అన్నోజిగూడలోని శివాస్ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హెచ్ఎంను సన్మానించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదవ తరగతిలో వందకు వంద శాతం ఫలితాలు రాబట్టడం వంటి కార్యక్రమాలపై హెచ్ఎం దృష్టిపెట్టారని అన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRL. DISTRICT JUDGE AT : SIRCILLA

I.A.No. 409 of 2023
In
O.S.No. 24 of 2018

Between:-
Ranganayakula Bhargavee & 20 others ...Pet/Plaintiffs
AND
Ranganayakula Purushothm & others ...Resp/Defendants

To,
Sriperambaduru Hari, S/o late Venkat Swamy, age: 45 years, r/o H.No. 4-7-15/31/1, Street No. 5, Raghavendra Nagar Colony, near Vijayanthi Talkies, Nacharam, Hyderabad 500076.

Take notice that the above named plaintiffs have instituted the above suit against the Resp/Defendant No. 1 & other seeking partition of the agricultural lands bearing Sy.Nos. 782, 783 and 784 measuring Ac: 0-10, Ac: 2-31 and Ac: 2-11, situate at Sircilla Town. You being class II heir of Ranganayakula Singaiah the above I.A No. 409/2023 has been filed for your inpleadment in the above case as proposed defendant No. 21, the same stands posted on 24-04-2024 for hearing.

You are hereby required to be present on 24-04-2024